
ఓం శ్రీసాయిరాం

# శ్రీసాయి సుదర్శనగీత

## స్థితి పటలం

## ఏకాదశ అధ్యాయము - విశ్వరూప దర్శన యోగము



(1) (28-10; అరవైవ రోజు)

| | |
|---|---|
| 1. | వగ వగ నేల కష్టదినాన సేయగ రాదా సాయి పూజ తనువు తరించ  నిలిచెద నీ తలపున సద్గుణజ్యోతినై ! |
| 2. | నిటలాక్షుని తోడ అనఘునింట నేనుండ దక్షిణలేల నాకు ప్రదక్షిణ చాలు స్ఫూర్తితో రక్షణ గోర నిత్తు నంటిగా! |

(2) (29-10; అరవైఒకటవ రోజు)

| | |
|---|---|
| 3. | తిట్టిన వాని తిట్టకు నీ అవినీతిన్ వాడు గ్రామ సూకరమై<br>నాలిక తోన నతి శుభ్రము చేసెడి ఆత్మ రూపుడే ఓర్పు గని నీ అవినీతి దిద్దుకో..! |
| 4. | ఇంతలు చెప్పితి ననుచు పండ్లు కొరికెదవేల పిరికి పందవై<br>అపనిందల్ వేసిన వాడు కాడే నరులలో నారాయణుండు....! |
| 5. | చేతులెత్తి మొక్కంగ నేర్చుకో నిందాస్తుతి చేసిన వాని పాదములంటి పరమ పవిత్రమైన<br>పదమున్ చూపితి వంచు పరవశింపన్....! |

| | |
|---|---|
| 6. | ఏల పాడవో! వాడే నిను తీర్చిదిద్దు విశ్వాంత రూపుండౌ తెలుసుకో<br>నిన్నరసి అనగల నరుడిలో నిండిన ఈ సాయి నారాయణుండే....! |
| 7. | తప్పులు సేయుట సహజం అది దిద్ది పశ్చాత్తాప పడుటే పరివర్తంబౌ....<br>కూరిమి బిడ్డా రమ్మని ఓరిమి నీతులు సెప్పితి విన్నావా తండ్రి....! |
| 8. | అడుగడుగున తప్పటడుగులు ఆ నాడున్, ఈనాడున్ లేక వేయుచుంటివే అన్నా! నేనే మన్నా, నిను తిట్టానా, వెన్నుపై కొట్టానా, పెట్టగ నేర్చిన చేతులివి, నీ నోటిపై కొట్టగ మది రాదు....! |
| 9. | మది వింతల్ నవనిందల్ నాపై వేయక యుంటివే! నే నూరుకుంటి గాదా, నోరిమిన్ గనుమా<br>నేటికిన్ నరులలో నిండిన నారాయణుని....! |
| 10. | చీపురు కట్టనుచు, హేళన నేటికి నది యొక తిట్టా నా మందిరమును చిమ్మేటి<br>చీపురవుదువా జేరి పోదువా, ఉలిపిరి పిట్ట అది నెంతటి నర జన్మకు వచ్చునో నరయంగ నేర్చవే....<br>నీ మదిన్ ముందు చూసుకో మురికి తొలగించు....! |
| 11. | ముద్దర సుద్దిగ పరిశుద్ధవై నా ముద్దుల పట్టివి గావా అక్కున చేర్చుకొందు, నవనిందల్ వేసితి వనుచు<br>కించుత్తున్ కించ పరచ నీ నరులలో నిండిన సాయిరాముండ నారాయణుండ....! |
| 12. | పదిమంది మెచ్చు ఆత్మస్తుతి కంటే అవహేళన అపనిందల్ నీ కెంతో మేలవు గాక<br>నీ మేలు గాంచి చెప్పితినే 'సాయన్న' అనుచు క్షమింతు మేరువునై....! |
| 13. | నేటికి నా..దాసుండని పదే, పదే పల్కి... కించ పరచ నగుబాటు గాదు, ననుగని నేర్చుకో, ఓర్చుకో,<br>ఓర్పు నేర్పు, నే నరులలో అవతరించిన నారాయణుండను...! |
| 14. | ఎవరో నేమో అనెదరని ఊరక నేడ్తు వేలా? ఊర పందివా? "దేముడా! పాప ఖర్మడా",<br>అనుచు నీ రాత నదేమిటన్నా తిట్టుచుందురే, నా చేతన్ మానుకొంటినా...<br>నా చేతికి చిక్కితి రనుచు నిన్నేనాడు నాడి పోయంగ లేదే...! |
| 15. | కొండను అద్దమంచు కొలిచి చూపిన తగ్గునటయ్య ఘనత.. గురువిందవు గాకు, గురునింద చేయకు, ఇంత చెప్పి చూపితి, క్షమా హృదయుండనై, అన్నన్న, నాకున్, నీకున్ నింత భేదమా నని పదే, పదే నేడ్వబోకు పశ్చాత్తాప హృదయ పరివేదన చెందిన నాడే నరుడా చేరుదువు పరమాత్మన్ నీ సాయి నారాయణునన్...! |
| 16. | పలుకు సాయినారాయణా ననుచు పలికింతు, పదే పదే నీ హృదయాన తంత్రులను మీటి<br>నవరాగ వీచికలు మీటి నిను జీవన్ముక్తుని జేయ ఆ మురళి లోలుండనై నీ ముందట నిల్చితిన్...! |
| 17. | ముదిమిన కనలేవు నీ కన్నుల కమ్ము పొరలు దేహంబు వణుకు నోటి మాట చచ్చుబడదే...<br>తొందర ఏటికి లేదు నీకు? |

| | |
|---|---|
| 18. | కాటికి కాళ్ళు చాపి కాలము ముంచుక వచ్చిన నాడా నను పిలుతువు? <br> బండెడు కట్టెలు కాల్చ అగ్గిన బుగ్గవుదువ్ కాని నీ కాల ఖర్మం దీర్చ నౌదునా....! |
| 19. | నీ ముందర నిల్చితి మురళీ ధరుండనై, జీవన ముక్తిని చేయగ విశ్వ సంగీతాలాపన చేయుదు వినుము, వినుము <br> వినదించుము నీకు వినతినిస్తు, ఆరతి సేయగ నేర్పియు నీకై కరము నందింప, నా కాకడ ఆరతికేల రావు....! |
| 20. | ఇంకెన్ని సార్లని చెప్పుదు ఏటికి నీ రాతల్ నీటి మూటలే వట్టి చేతలన్ చేయక.. <br> చేరుము నీ సాయిరాముండను....! |
| 21. | శుభమన్నా నీకు శుభం.. సుఖమన్నా నీకు సుఖం.. శ్రీకరము కలుష హరము <br> నిర్లిప్తుడవై చేరుము నిత్తు మోక్ష ప్రదము....! |
| 22. | సత్, చిత్ లు ఏకం చేసి సాయి సిరి సంపదల నిలయమునకు కదులుము.. <br> కదులుము, దివ్యపథము దర్శించుము సాయినారాయణుండనై చెప్పుచుంటి....! |
| 23. | ఆరతి నేల నీచ్చెదవు నీ కర్మము కప్పురంబై కరగంగ కాదే.... <br> చేసెద పాప కర్మల అనుక్షణమున్ హారతులు పలుక నివాళులు వ్యర్థముగా నేల చేసెదవు.? |
| 24. | పరుషపు వాక్యములు పలికితి నంచు పలు వ్యథల పడనేల? <br> నీ కథల నంతము చేసి నీ మదిన్ కర్పూరమై వెలిగించ కాదంటినా వృధా ఖర్చు లేలా? |
| 25. | చేరుము, చేరుము శ్రీసాయి నారాయణుండ చింతలు దీర్చ నేను శిరిడీలోనే లేను నీ చెంతనే ఉన్నాను <br> నీ..వింతగా వ్యథలు పడనేల, పరుగెత్త నేల పలు దిక్కుల పరిగెత్త నేల....! |
| 26. | పలుకుదు నన్నాను నీవు ఆర్తితో పిలువ కనిపింతు నన్నానా వినిపించుకోవేమి ఓ వింత మనిషి, <br> క్షేత్రాలు నీకేల పుణ్యవాహినుల మునగంగ నేల ముందున్న నను గానవు, మున్ముందర పోయెదవు....! |
| 27. | జపమేల, తపమేల, మంత్రంబు ఏల, మదినున్న నను గానవే ఓ మొద్దు సన్యాసి వరములనే ఇస్తున్న <br> వెతలేల పడేవు కాల దన్నుదువేని ఇక కన్పించ బోను....! |
| 28. | ఏ శిరిడీ వచ్చినా, ఏ క్షేత్రమేగినా, బురిడీల బ్రతుకు కరుగునా కరిగింతు, వెలిగించు దీపము చిమ్మ చీకటి <br> పోవ నీ ఏజన్మ పుణ్యాలో పిల్ల తెమ్మెరలై నిను జేర్చ నా దరికి సాయి ప్రభంజనం శిరిడీ నిలయం చేరెదవా <br> చెరిగి పారేతు చెప్పు నీ పాపాలు....! |
| 29. | నీ మనసు దరియగా నది ద్వారక గాదా? ఘోర పాపాలు దహియించు ధునిలో <br> పుణ్యాల వెలిగించు నీ పుణ్య సుకృతం గాగ పిలుపందుకో ఇది పిల్ల తెమ్మెరలా....! |
| 30. | పలికింతు, పలికింతు పంచవేదాలు కనిపింతు నీవున్న చోటన్న, నేనన్న సాయన్న <br> నరులలో నిండిన నారాయణుండ శ్రీసాయినాథుండ వేసారి చెబుతున్న ఇక తొలగి పోతున్న....! |

(3) (30-10; అరవైరెండవ రోజు)

| | |
|---|---|
| 31. | నీ మనసు మంచిగ నిల్పుము సంకల్పము నతి మంచి దవును<br>మనసున్ సంకల్పమున్ విడి విడిగా చూచితివేమి చిడుముడి పడి చిక్కున్ చేర్చున్....! |
| 32. | నీ మానస మందు మదించి చూచినన్ జగన్మంగళా కారుడు జగన్నాథుడు దర్శన మిచ్చున్<br>మానస మందే సంకల్పము కదంబ మాలికవలె కలిసి ఉండు<br>నీ మనసు మంచి నెంచ సుముఖమై సంకల్పము మంచి నెంచు....! |
| 33. | ఎంచిన మంచిని పంచు పది మందికి ఆ మంచినన్ గలాడే మంగళ కారుడు<br>మందరగిరి దారుడౌ సాయినాథుండు నూరు మంచి పనులు నోర్చ నొక మంచి నీకొచ్చు<br>ఆ మంచి నెంచుము, అది పంచు, వ్యాపించు సుమధుర సుమనోహర పరిమళంబై....! |
| 34. | లోకాల మంగళ కల్యాణ ప్రదము నిచ్చు, నీకున్న మంచేదో నువు పంచుటే కాదు<br>నొకరి కున్నదంచు, నేడ్చేటి గుణమేల...? |
| 35. | దూరేటి గుడిసెలేల, నీవి శ్రీరంగ నీతులా నీకు లేదని ఏడ్వ నొక కన్ను బోదే పరుల కున్నదని ఏడ్వ ఇంకొక<br>కన్ను బోదే అజ్ఞానమునకున్ అంధకారము తోడైన అన్నన్న నీకు! నిల్పొన నీడయే లేదు....! |
| 36. | సత్య సంకల్ప సిద్దిగాగ బుద్ధి సతతము సరిదిద్దవయ్యా<br>ముద్దుల పట్టివని నే నొప్పుకొంటి ముందు సరిదిద్దు నీ మనసు నించే....! |
| 37. | ఓనమాలు లేక వేదాంగ వేదముల్ వేద శోధిత కార్యముల్ చెప్పంగ నేర్తువే..!<br>నీ మనసు సరిదిద్ది పరిశుద్ధుడవానాడు పరమేశ్వరుండు జగమంత, ఇహమంత పరివ్యాప్తియై తోచు...! |
| 38. | వెదుకుట ఎందుకు, ఎందెందు వెదికేవు నీయందు నేనున్న, ముందు నను కనుగొనుమన్నా...! |
| 39. | నీ మనసు ముందు వాకిలి మూయ, ముందు మున్ముందు మురళీ మోహనుం కనగలవా ఎందెందు?<br>పసిపిల్ల నవ్వుల్లో, విచ్చేటి పువ్వుల్లో, ఎంచేటి మంచిలో, చేసేటి పూజలో, లలిత కళలలో, నవ వేద<br>విధులలో, నిధులలో, హృదులలో, విను వీధులలో, సుడులలో, జపములో, తపములో, జీవంబులన్, సకల<br>జగంబులన్, సాగరంబులన్, సంగీత సరస్వతినై సరిగమల పదనిసల నవరాగ మాధురుల నవభక్తుల<br>నందున ఎంచి చూచిన లేనే? ఎందు గనగ లేవు? ఎక్కడెక్కడ చూచిన, ఆ రూపు నేనను దోచు....! |
| 40. | నీకున్న కళ్ళ మరి నాకు మూడెట్టి నీకున్న రెండు కరములు మరి రెండెట్టి నీకు ఒక శిరసున్న నాకు<br>పది శిరస్సులు ఆపాదించు అర్ధవ్యర్థుడా! ఎందుకురా నాకు ఈ పగటి వేషాలు? |
| 41. | ఎక్కడో నింగిలో నే నిలిచి లేను నీలోనే ఉన్నాను, నే పల్కుతున్నానే? |

| | |
|---|---|
| | నిజమిది తెలియక, నెందెందు వెదికేవు....! |
| 42. | నీలాకాశంబునకు అంతంబున్నదా? విశాల నీరధికి నొక రూపున్నదా? గాలి దూరని చోటు ఎందైనా ఉన్నదా ?విశ్వ వ్యాప్తమైన పరమేశు ఆత్మను పరి వ్యాప్తము గాని చోటెక్కడున్నది....! |
| 43. | ఎక్కడో నేనంచు వెదుకుటే వింత! నీకున్న మేధ యేమాయె నంత!<br>మాయ కప్పిన కనుల్, కన్పించ లేవా! మనసు నిండిన పొరల్, విడదీసి చూడు....! |
| 44. | అణువణువు నేనుంటి — అంతరిక్షముదాక దాగిన నేను, ఆగి, ఆగిన నేను, తొంగి చూచిన నేను పొంగు సముద్రముగాను, దశావతారముల్ దర్శించుటే తెలుసు దశదశాంశ దశావతారములు అంతర రూపుండనై అంతర్లీన మయితి ఈ జగతిలోన నన్నందు కోగలవా? నరసి చూడుము? |
| 45. | దొంగాట కాదిది, విశ్వ విశ్వాంతరాళ విశ్వ విభుండనై విశ్వ సంగీతమై, వినతించు, వినిపించు<br>నీ పాట, నామాట, ప్రతి నోట, ప్రతి పూట, పాలలో వెన్నలా వ్యాపించిన నన్ను<br>మనసు మథించిన కాని నీ అవివేక అజ్ఞాన మంతరింప సేయ....! |
| 46. | మది చిలుకు, మది పలుకు ఆ పలుకు నా పలుకు అపైన నా పలుకు నీపైన చిలుకు...! |
| 47. | చిక్కెదనన్నానని చేతిలో చిక్కనా? నీ చిక్కుముడు విప్పుకో, నా అక్కున జేర్తును<br>పల్కు పల్కున నేను ఫక్కున నవ్వుతూ చిక్కనా నా తండ్రి! నీకు చింతేల....! |
| 48. | అందుకో, అందుకో నన్నందుకోవే! సందు, సందుల వెదుక నేల వెదుకు నీ ఎదలోనే నున్నాను<br>ఎక్కడో, వెదికేటి, నా చిట్టి తనయా! నిను గాంచి నవ్వనా, అలకేలనయ్య....! |
| 49. | బుడి, బుడి రాగాలు, నీ బుంగ మూతులు నా ముందు చూపకిక, ముద్దుగావవి నాకు మొద్దు చేష్టలే...! |
| 50. | బాల్య క్రీడలంచు ఎన్నేళ్ల భరియింతు అమ్మమ్మ నీవా! చిన్ని బాలుడవు గావే!<br>నా ఓర్పు! నా నేర్పు, అడుగంట జేసేవే!నా పాలిటి కాలుడవు కావే నీవు....! |
| 51. | కరుణా సముద్రుండ, శ్రీసాయినాథుండ నే విశ్వరూపుండ విశ్వంబునంత నే విలీనమై,<br>నా శక్తితో పరిభ్రమింతు పరమ పావనుండ, లోకాల నుండు పరమేశుండ....! |
| 52. | నాకేది పేరు, నాకేది రూపు నేలేని తావేది, చూపెదవ చూపు చూపు చూపుల దోచు, విశ్వ పరిపాలకుండనై నే సిద్ధ పురుషుండ శ్రీసాయినాథుండ....! |
| 53. | ఏ పేరు పిలిచినా అది నాదే సుమా! ఏ రూపు నిల్పిన బహురూపకుండ!<br>ఏ తావు వెతికినా నే నిండి ఉండ ఏ భక్తి భావనల బాటైనా నను జేర్చు...! |
| 54. | భగవంతు తోటకు బాటేది అన్న మంచి దారులన్ని, నా పంచ చేర్చేను వంచనలకు గురిగాక, ఒరిగి పోవగ |

| | |
|---|---|
| | నేల పరుగు పరుగున నన్ను చేరుకో, చేపట్టెద నీ సిద్ధ పురుషుండ, శ్రీసాయినాథుండ....! |
| 55. | నువు కట్టేటి వస్త్రాల దారాలెన్నో భూమిపై నిల్చేటి జీవాలెన్నో! నింగిపై వెలిగేటి తారలింకెన్నో!<br>లెక్కెట్టి చెప్పేటి చవట దద్దమ్మ అవనిలో నా విశ్వరూపాల నువు నేనాడు<br>అవలోకించగలవే.! వ్యర్థుడా నన్నరయ గలవే...! |
| 56. | పరుగెత్తు, పరుగెత్తు, పరిగెత్తి గసపెట్టు పది జన్మలెత్తిన బుసకొట్టి, బుసకొట్టి అలసి పొదువే గాని,<br>నిన్ను నీవే అరయ లేని అర్థకుడా నన్నే నాడు నీవు నరయంగ గలవు! నా విశ్వ రూపాల నీవెన్న గలవు....! |
| 57. | అర్థించు కున్నాను అర్థముగా చెపుతా అర్థమవునే నేమో అరసి చూడుము నొక్క క్షణం...! |
| 58. | భూమిం నా పాదంబు గాగ నింగిని నాభిన్ జేసి, వాయువే నా ప్రాణము గాన..సూర్యచంద్రుల్<br>నాదు నేత్రంబులరయ దిక్కులే నాదు కర్ణంబుల్ స్వర్గమే గదా నా శిరస్సు చూడు...! |
| 59. | అగ్ని నా నోరుగన్, జలధి నా కడుపుగన్ ఏ దేవునకున్ తోచు దేవ, మానవ, పశు, పక్షి,<br>నాగ గంధర్వ, అసురులతో కుక్షిలో చిత్రమై భాసించునో మూడు లోకంబులకు — ముక్కోటినై తోచు<br>విష్ణుమూర్తందువా! పరికించి చూడు ఏ దేవుడందువో! ఏ పేరు పిలుతువో? |
| 60. | విశ్వ విశ్వాంత రాశము అంతర్లీనమై ఆది మధ్యాంత రహితుండనై అణుపణువు<br>విలీనంబైన పిలుపు పిలుపు నన్ను ఏ పేరునన్ తోచినన్ ఏ రూపునన్ చూసినన్<br>సర్వ నామంబులన్ పలుకు సర్వ రూపంబులన్ నిలుతు....! |
| 61. | సరిగమల పదనిసల పలికే స్వరములు ఏడైన ఆ సప్త స్వరములే నొక సంగీతఝరి గాన<br>సర్వాంతర వ్యాప్తి అయిన విశ్వ విలీనకుండ ఏ పేరు పిలుతువో, ఏ రూపు నీ మది నిల్పుదువో<br>చెప్పింది చెప్పి, మరి మరి చెప్పి, విసిగించబోను....! |
| 62. | నీవసలే అవిటి పిచ్చుకవు వ్యర్థంబు గాదే అణ్వస్త్ర మేల అణిగి పొదువే ఖర్మ! నింత వ్యర్థంబు గాను<br>ఈ సిద్ధపురుషుండ చేర నీ వెన్నడు సంపూర్ణుండ? |
| 63. | దిక్పాలకుల నేను, దిక్కులను నేను, బ్రహ్మలకు బ్రహ్మ - నవ బ్రహ్మను నేను<br>విష్ణుండ, జిష్ణుండ, కృష్ణుండ, దత్తుండ, రాముండను నేనే, అల నరసింహుడను నేనే....! |
| 64. | దుష్టులను శిక్షించ — శిష్టులను రక్షించ ఒక్కొక్క రూపమున్ — ఒక్కొక్క కారణ ఒక్కొక్క కాలంబు<br>నొక్కొక్క గుణంబు పెక్కగు రూపంబుల — రూప రూపుండ నేనవుదు....! |
| 65. | గుణ గుణాల గుణించ నీ తరమగునా? సద్గుణ, నిర్గుణరూపంబులన్ కలిపి నేక రూపుండనై దీపించు<br>తెలుసా? రూపరహితుడ నేను.. బహురూపులను నేను..భావింప మదిన ఆ భావము నంది నలరింతు నేను |
| 66. | దిక్కు, దిక్కుల తోచె నీ దిక్కున్ నేనే దిక్కేల లేదంచు — గుబులేల..? దిగులేల..? |

| | |
|---|---|
| | దీన జనార్ధనుండ — ఆర్త త్రాణుండ ఆలింతు నీ మొరలు — నన్నర్థింతు వేని....! |
| 67. | పాలింతు నిను నేను నా పాలం బడిన గాని ఫాలాక్షుడను నేను పరిపాలింతునని ఎంచి, నీవు చేసిన దుశ్చరితముల్ చేసినన్ నే సరకుం చేయనని నలుసు నెంచకు నరికేను చేతులు — నర్మింహుడగుదును....! |
| 68. | నా ఫాలనేత్రంబున్ తెరవ — బుగ్గవు నీ దుశ్చరితములుగాగ నీ జీవితాలన్ — నవలోకించి నే నపేక్షించితిన్....! |
| 69. | అలక్ష్యము చేయకు — అది అలుసు గాదు సద్గురువునే బోధించి నిపుడు దండనాధుడనై దండింతు నెపుడూ రుద్ర రూపుండనై నర్తింతు నెపుడు....! |
| 70. | భద్రుండను.. నీ జీవితాల సద్బుద్ధిన్ గన భద్రుండనే గాని దుర్బుద్ధులన్ గన.. వీరభద్రుండనై, బుక్కులకు అందక, దిక్కులకు పొందక, పాతాళమున్ నంట.. పలుకైన లేకుండ మర్ధింతు నిను. ఎవరు నీ కండ ? ఎవరు నీ దండ!? నీ అండ, నీ దండ భక్తుల బంగారు కొండ నే విశ్వరూపుండ..విశ్వగీతిక నిపుడు వినిపించి చెప్పితి....! |
| 71. | ఎవరయ్యా నీకు నింత చెప్పేరు దిక్కులకు దిక్కంచు నీ పెద్ద దిక్కంచు నీ దిక్కున్ నిలిచి దీవించి చెప్పితి దండించి చెప్పితి -దండనార్హుడవు గాదే....! |
| 72. | శిక్షింప నిన్నెవరు రక్షింతురని గాని నిన్ను ముక్కలు సేయగ నలుసులన్ మిగలవే నది అలుసుగా గొనకు — నుసి నుసివౌ బ్రతుకు ఆ మసి మరకలు నా చేతి కంటలే! నీవు నా పాద మంటినన్....! |
| 73. | పాలించే నాథుండ — లోకాల, ఏకాల, ఏక నేకాల, రూప, రూపాల, బహురూప, విశ్వరూపాల వినతించు చుంటి — వినుము నా భక్తుడా భవార్ణ తారక నావికుడ నేను....! |

(4) (31-10; అరవై మూడవ రోజు)

| | |
|---|---|
| 74. | కర్మల నంటక ధర్మమున్ తప్పక కర్తవ్య పాలనన్ సేయుదువేని నా కంటన్ నిన్ జూతు, నా పదమంట సరిజేతు, వేయుమా అడుగు.... వేయి ఆలోచన నేల, ఆనందో బ్రహ్మన్ సేతును గాదే....! |
| 75. | ప్రేమన్ పిలిచిన ప్రేమ మయ రూపుండనై దోచు, దోచేదన్ మీ మానసములన్ ఆ వెన్నెల దొంగ వన్నెల చెలికాడు, గోపికా మానసచోరుడు, అనురాగమూర్తి గోపాలుని గన....! |
| 76. | పాపపు టాలోచనల్, పాడుంబనుల్.. పడి, పడి చేసి, కడివెడు దుఃఖ కలశంబులన్ పడి, పడి నీ బ్రతుకునన్, పడి పడి పోసుకున్న నీ దుశ్చరితల్ దుఃఖాంబుదిగా నీ కనుల్ కడివెడు కన్నీళ్లు కార్చ, నీ చేజేతులారన్ జేసుకొన్న కర్మంబు కాదే....! |

| | |
|---|---|
| 77. | కంటిన్ ముంగిటి క్షీర కలశాంబుధి — కాలం దోచుకున్న పాప కర్ముడి వీవే! కపటము మాని నా పాలంబడ చూపించుదు క్షీరాంబుధి, కాలం దన్నిన కలశంబులనై కన్నీరొదిలిన కాలం కాల్చక మానునా...! |
| 78. | అనురాగ మూర్తినై అణువణువున్ నిండిన నా విశ్వ రూపమున్ ఆర్థించిన, నా అడుగుల నంటిన అడుగడుగున నీ కంటం బడియెద కామపు పొరలన్ వీడి చూడుమా....! |
| 79. | ప్రేమంబిలువ ప్రేమైక మూర్తినై మిము జేరం బోయెద — నీ ప్రేమ నెచ్చెలుడై భక్తిన్ తల్వ భగవంతుడనై నీ ముందటి వాకిటన్ బంటునై నిలిచి కంటికి రెప్పనై — కాయక పోదునే....! |
| 80. | లోభ, మోహ గుణముల్ నిన్ దుశ్చరితన్ సేయ నీ దురితం బాపూటకై నీ మానసము నందు భయోత్పాతముల్ సుడిగుండ గండముల్ రగడన్ రగల్చ నరసింహ అవతారుండనై మీ కుత్తుకల్ నొత్తగ రుధిర ధారల్ గ్రోలగ వత్తున్....! |
| 81. | చచ్చెదరు నాదగు రూపున్ గన్నన్ మీ గుండె లవియం జేయగనేల? చిటికెడు ప్రేమన్ నింపగ లేరే మీ హృదయ కుహరము నందున్....! |
| 82. | కువ కువ లాడుచు గువ్వ పిట్టలై భవ తారకమున్ దాటించెద రామనామ, సాయిరామ, కృష్ణ నామము నేనే..అనేకానేక నామ నామంబులన్ నేనే, రూపంబులన్ నేనే గాతును, బ్రోతును, తలచినన్ పిలచినన్....! |
| 83. | బుజ్జగించితి, గుజ్జన గూళ్ల బుజ్జాయి వనుచు మీ బొజ్జల్ కూర్మి ప్రేమపు ముద్దలున్ తిన బెట్టితి ముముక్షువవు దనుచున్నన్ మురిపాలన్ రంగరించిన నాదగు ప్రేమామృతంబున్....! |
| 84. | ఒప్పున బుజ్జన్న! రా రా నీ బొజ్జన్ విశ్వ విద్యల్ నలుగున్ వంటం బట్టంగా నయమంచు చెపితిన్, నే అనునయ మూర్తినై నాదగు విశ్వ ప్రేమైక నవతారమున్ నీ కంటికి నాగునే? |
| 85. | నాదగు గారపు మమతల్ నీదగు అజ్ఞాన గాడాంధకారముల్ చీల్చగ లేవంచు ఎంచి.. చిన్న బోయితిన్ నాడు గదా కంటి నీవొక కఠిన పాషాణ శిలవనుచు నా అనునయంబుల అనురాగములు నిన్ కరిగించగ లేవంచు! |
| 86. | నరుడికిన్ నొక మాటనుకొంటిన్ పరుడివై పశువైతివే, పశువుకున్ నొక దెబ్బన్ చాలదే? నా ముద్దుల తనయా నీ పొద్దుల నిద్దుర కరుగం జొచ్చెన్....! |
| 87. | తిండికిన్, తిట్లకున్, పొట్లంగిత్తవై కొమ్ములన్ విసిరెడి మీకు పశువవుదువేని భయంబున చెప్పంగ సంకల్పించితిన్ దండంబైన నాదరి కొత్తు వన్న నీ బాగుం కోరి....! |
| 88. | విశ్వావతారంబులన్, కృష్ణున్, విష్ణున్, రామున్, బ్రహ్మన్, వసువులన్, సురలన్, గిరులన్, దశావతారంబులన్, అగ్గిన్ బుగ్గిన్ సత్తు అసత్తున్, సత్య రూపంబులన్ చూపితి, నిప్పటి వరకు నీదగు కూరిమిన్ గోరి....! |

| | |
|---|---|
| ౮౯. | అనన్యైక ప్రేమాను రాగంబులు పంచితి నీ పాప సంచితమేమి పరికించినన్ నాదగు పాదముల్ పావన గంగన్ సరి పంచినన్, మురిపించినన్, ముంచినన్, సరికాని నీ జీవితాలన్ సరిగమల, సప్త స్వరముల్ పలికించగ, విశ్వ విపంచినై — వినిపించిన విశ్వ మోహన గీతికల్....! |
| ౯౦. | వీనుల విందు సేయ — విన్పించినన్ ఇంగితం ఇంత లేక — నీవొక ఇనుప గుండువై — నా కంటం బడగన్ నిన్ ముక్కలు సేయగ జూపించెద నా విరాట్ స్వరూపము, భయానక రూపము....! |
| ౯౧. | సమ్మెట దెబ్బలకున్, ముక్కల్ సెక్కల్ అవుదువని నే నాలోచించి, నిప్పటివరకు చెప్పిన మాట చెప్పక చెప్పితి నా విరాటరూపమున్ గాంచుము, మీ రాటన్ గట్టిన పశువుల జన్మగాంచిన పరిపక్వ మవుదువేమో...! |
| ౯౨. | భువనంబంత నాదగు కాయమున్ గాదే? నింగంతన్ శిరముల్ అనేకానేక శిరముల్, బాహువుల్, వేలకు వేలు లెక్కకు మిక్కుటంబౌ బాహువుల్ నాదగు జిహ్వల్ ప్రళయాగ్ని జ్వాలల్ ప్రభవించు చుండన్ నాల్కలు జాచి మృత్యు రూపంబునై మీ కర్మల్ మిము కాల్పింపగ, కబళించగ నాదగు నాల్కల్ జాచి మింగుచున్ నీ మృత్యు వవుదున్ నేనే....! |
| ౯౩. | విశ్వ ప్రేమైక సృష్టిన్ జూపిన ఆ విధాతనే! విశ్వ విరాట స్వరూపంబునై సృష్టిన్, గిష్టిన్, మృత్యువై, కాలంబునై, ప్రళయ ప్రభంజన ప్రణయాగ్ని కీలలన్ వెదజల్లుచు మృత్యువునై పట్టి ఆ కరాళ హస్తముల్, నాదగు కోట్ల కోట్ల నోళ్ళన్ కబళింతు కాలుండనై....! |
| ౯౪. | విశ్వమంతా నా విలయ నృత్యం గాంచి వణికె ఒక్క సెకనైనా భరించ లేక జ్యోతిన్ గాంచి మిడుతన్ మింగపడి నుగ్గై, బుగ్గై మిగులు పగిది కాలాంతకుడైన నా కన్నులన్ తెరిచిన అర గంటైనన్ అర మూతల భస్మంబు గాక మీ బ్రతుకులన్ మిగులునే బుగ్గిన్....! |
| ౯౫. | సృష్టించిన జీవులన్ భక్షించెదన్ భవ భంగులన్ కాలాంతర మృత్యువునై, కాలమునై, కాల నాగంబులనై, కాల పాశంబులన్ మీ కంఠంబు ఉరి తాళ్లను చేసి మీరు ఏడేడ ఎక్కడ ఎప్పుడు నక్కినన్ కుక్కుదు....! |
| ౯౬. | నా కాళాంతర నృత్యముల నా కాళ్ళన్ నలిగి కకావికలై పడి పోవుట గాదే! మీ రైళ్లన్, కారులన్, నావల్, విమాన చోదంబుల్, ఆకాశయానంబుల్, నదుల్, సాగరాంతర ఉప్పెనల్ ప్రకృతి కన్నెర్ర జేసిన ఆ కాంతులు నా నేత్రముల నుండి ధారలు వార గుంపుల్ గుంపుల్ బడి చచ్చెలిక చూడు....! |
| ౯౭. | మీ దగు ఆయువుల్, అకాల మృత్యువుల్ నాదగు నోట నా వాతన్ బడగ మీరేడకు పోదురో, నఖ, శిఖ పర్యంతరమున్, దశ, దిశలన్, పాతాళ మడుగంటినన్ మింటిన్ దాటి నక్షత్ర లోకములన్ నర్తించినన్ నాదగు కన్నుల బడక, నా కాళ్ళ ప్రళయ కాల నృత్యములన్....! |
| ౯౮. | మృత్యుల్ గాక మిగులుదురే? అగ్నిన్, బుగ్గైన నీరధిన్ బ్రతుకు మున్నీరౌ, కన్నీరౌ కాల్చక మానునై, మునుపు నీవు చేసిన పాపపు కర్మంబుల్ కట్టి కుడపన్ ఆనాడు కాంచగ ఆక్రందనల్ మిన్నుల్లు ముట్ట సేయ నీవొక అక్కుపక్షి వంచు |

| | |
|---|---|
| | రోతన్ నెట్టివేయుదు, ఆ కాకులు కూడా రోతంబడి, నీకాయంబున్ ముట్టగ నేరవు సుమా...! |
| 99. | కన్నా! అయినన్ నిను నే కన్న! నెవరున్ నే లీలన్ ఈ ప్రేమ బంధమున్ త్రెంచగ నేర్తురే? నీ పిశాచ నర్తనల్ కని కనుల నీరు దిరగన్, అదో బూచంచు నాదగు భయానక విరాట రూపమున్ జూపితి గాని, అదియు అసాంతము కాదు, ఒక పిసరంత మాత్రమే...! |
| 100. | తనయుల్ తప్పు దారింబడ దండింప నేర్తురే....మాతా, పితలు నైన నే దండింప దండనార్హుడవే నీ దారికిన్ వచ్చితి నంచు ఇదే దరహాస చంద్రికల్ నీపై జల్లితి, ముచ్చటగన్ మురిపంబునకై, నా తండ్రి నీవే నన్న చిటికెన వేలిచ్చి నిలిపెద నిజ కైవల్యమున్ చూపించెదన్....! |
| 101. | కలుగక, కలిగిన ఈ సత్సంకల్పం సడలక మున్నే — నే ఏకాంతమునకో నేగి, శ్రీకాంతున్ ధ్యానింపుము.. పద, పద ప్రొద్దుల్ గడిచె, నా పద సన్నిధికిన్....! |
| 102. | నాయనా! నీ మతి చంచలము గాగ.. సద్బుద్ధిన్ నిల్పినన్ నిజమని నమ్మి కాయనా! నమ్మెదనా కుక్కన్ దాలి గుంటన్ నున్న తరి....జ్ఞాని పగిది ఆలోచించి, దొంగనేకుండన్ ముట్టంగ నేర్చి నా బ్రతుకంచు చక్కగ నీతులు చెప్పినట్లు ఏ అదృష్టవశంబునన్ నీకున్ కల్గిన ఏకాంతము ఏ కాంతను కనుటకో ఉపయోగించ.. ఆ పోకడ లేటికి, నీ పోకిరి బుద్ధిన్ నే కాంచ కుంటినే....! |
| 103. | నీ నిజ పద ధామముల్ నా పరంధామ సన్నిదానమే....! |
| 104. | శునక సూకరమై బ్రతుకున్ వెళ్ళ దీయుమా! నిన్ మార్చన్ నా చేతం గాక చేయి వదిలితి చెనటివై మిగులుదువో? |

(ర) (01-11; అరవైనాలుగవ రోజు)

| | |
|---|---|
| 105. | విశ్వ విభుండ — విశ్వ ప్రభుండ నా విశ్వ లీలల్ విన్పించినన్ కన్పింపగ చేసినన్ కాంచంగ ఈ జ్ఞాన నేత్రముల్ కల్గిన నేని నన్ కాంచగల్గు అదృష్టవంతుడు ఆది నుండి ఈ అనాది వరకు నూటికి ఒక్కరో ఇద్దరో సుమా....! |
| 106. | నా విరాట స్వరూపమున్ నాటికిన్ నేటికిన్ చూపించన్ సంసిద్ధుడనే! అదితి పుత్రుల్, అశ్వనీ దేవతల్, అష్ట వసువుల్, సనక సనందుల్, మనువుల్, పితృ దేవతల్ నాదగు లెక్కకు మిక్కుటమౌ నోళ్ళన్ కాళ్ళన్ బాహువుల్ అగ్ని జ్వాలల్ ప్రజ్వరిల్లగన్ ప్రభవించు నా విరాట స్వరూపము కాంచిరి కాంచగన్ నీవు నిశ్చేష్టుడ వగుదువు నిజమిది తెల్పెద....! |
| 107. | లీలా మానుషుండ — నా మాయన్ కాంచగ లేవు నాటికీ నేటికీ నే నలనాటి ఆలమందల్ కాచెడి ఆ గోపాలుడన్: నాదగు శిష్యుడు నాటి అర్జునుడు దివ్య దృష్టిన్ ననుకాంచి "శ్రీకృష్ణ పరమాత్మ తత్వమున్" |
| 108. | గోగణంబులైన నొక మందకు తెచ్చితి పోట్ల గిత్తలన్ నాదగు మురళీ మోహన రాగముల్,విన్పింప గ్రాసము వదలి గానాంబుధి ఆనంద తరంగ మృదు పల్లవులై తోప ఒక గాటకున్ వచ్చెనే గ్రాసము గీసము వీడి |
| 109. | నానా గుణముల్, నానా గణముల్, నరులన్, నవవిధ భక్తులన్, |

| | |
|---|---|
| | నూరింపోసి బ్రహ్మ తత్వమున్ నారుగ చేసినన్, నీరుగ మాధవతత్వం అందగ లేరే...! |
| 110. | గ్రాసమున్ మేయు నా గోవుల కంటెన్ పది వీసముల్ తక్కువ బ్రతికెడి మీ బ్రతుకు ఏ పాటికిన్? నను గాంచగ లేవు మీకేటికి విశ్వ రూపముల్....! |
| 111. | జ్ఞానాంబుధి నో కడనైనన్ మంచి తీయగ లేరు నా విరాట స్వరూపమున్ ఏ దివ్య దృష్టులన్ ఇవ్వ.. కను సారించి చర్మ చక్షువులన్ కందురే గుండె పగిలి చత్తురు గదే! మీరేటి మానవుల్...! |
| 112. | నా ప్రియ శిష్యుడు, ప్రియ బాంధవుడు నా జ్ఞాననిధి అర్జునుడున్ మించు శిష్యుడు నరులన్ నొక్కడే నొక్కడికి వొక్కండు గలడో నొక్కి చెపుమా? |
| 113. | విశ్వ విరాట ప్రళయ రూపముల్ నా కరాళ నృత్యము నీ కంటికిన్ అందగ లేవు నా వంటకిన్ రాని మీ మూర్ఖపు బ్రతుకుల్ విజ్ఞాన వీధులన్ వెల్గులన్ చిమ్మగ లేవు — ఎంత చెప్పినన్....! |
| 114. | సర్వము సర్వేశుడటంచు సన్మతి చేయన్ ఈ నరసున్ నిల్పుటే నీకున్ నాకున్ తేలికే గదా! మంత్రాంగంబుల మారగ లేవు జపముల్ సేయగ లేవు జన్మ తరించగన్....! |
| 115. | ఇంద్రియ భోగ లాలసల్ ఇసుమంతైనన్ వదలంగ లేవు నవవిధ భక్తులన్ సేరంగ లేవు చేయుము సర్వస్వ శరణాగతి నీ గతి నేనై గాతు సద్గుణమతి నందెదవేని....! |
| 116. | మధుర, మధుర, మధుర భక్తిన్ నా మధురాపతిన్ మానస మందున నిల్పితివేని మధురంబౌ బ్రతుకుల్ ప్రతి నరుని మనమున నందన వనమున్ జేతు నంద నందార్పితున్ అందం గలవే..! |
| 117. | ఆ లీల ఘన శ్యాముడు — సుందర వదనుడు మీ అందరి మనో మందిరమున్ నిలిపి భజించుట తేలిక సుమ్మీ! భక్తిన్ గోర గోపికలై చేరగ రండి గోపికల్ మధుర భక్తికి నిదర్శన దర్శకులే....! |
| 118. | భక్తిన్ భక్తురెల్ల కాలేరు గోపికల్ ప్రతి నొక్క గోపికన్ భక్తులకు భక్తై భాసించు ఆ మధుర భక్తి మనమునన్ నిలిపినన్ ఈ వని అంతన్ ఆమనియై కృష్ణ గీతికల్ రవళింతు బృందావనిగా...! |
| 119. | నీకున్ వేద వేదాంగముల్ పంచ తత్వముల్ జపతపముల్ వంటన్ బట్టగ లేవు కంటిన్ శ్రీ కృష్ణుని రూపము నీ కంటన్ నిల్పుము, నీదగు జీవితమెల్ల తరించు తేలిక మార్గమే? |
| 120. | ఇంటింటన్ మధుర భక్తిన్ మురళీ మోహన మోహన గీతికల్ రవళింపగ రయమున ఆ శ్రీహరి నరహరియౌ, మీ నరుల జన్మ సార్ధకత కాగన్....! |
| 121. | నీ తలపున కను కృష్ణుని నీ మానస మందు నిల్పు, గోవిందు.. నీ స్మృతి, నీ స్మరణ, నీదగు స్మరణ, నీ శృతి నీ లయ, సర్వం శరణాగతి యన మాధవు గానగ పోదే....! |
| 122. | ఇంతల్ నే చెప్పితి ఇది వింతలు కాదు, ఇసుమంతైనన్ నీ మది భక్తి భావము గన్నన్ |

| | |
|---|---|
| | నీ బాధల్ హరించి భవ జలధిన్ దాటింతు దాటించే నీ శ్రీ కృష్ణభగవానునే....! |
| 123. | సర్వము నన్ను నమ్మి జీవిత రథ సారథి సేయ అర్జుని రథమున్ తోలితిన్<br>సర్వస్య శరణాగతి యన బంటునై ఇంటి ముంగిట కాపు కాయనా....! |
| 124. | భక్తులకున్ బంటు ఈ సాయినాథుడే! భక్తులు భగవంతుని దలతురు భగవంతుడు భక్తుల జేరున్....! |
| 125. | నిర్మల మనంబునన్ నీరము నిచ్చిన నొక్క చుక్క చాలునే! ఆడంబరమున్ అపర్ణ రథమున్<br>పంచ కళ్యాణ పట్టపు ఏనుగుల్ ఇవ్వన్ నే కొనగోటన్ నే నాటన్ పట్టన్....! |
| 126. | ఆ శబరి భక్తిన్ నిచ్చిన ఎంగిలి పళ్ళే ఎంత ప్రియంబులై నవ రుచులనుపించు..షడ్ర శోపేతంబులై నాకున్ దోచ ఆ<br>విందున్ బహు పసందై నే ఆరగించితి భవమున్ భక్తికి మించి ఏది ఉన్నదో! |

(6) (01-11; అరవై అయిదవ రోజు)

| | |
|---|---|
| 127. | నర్తకుని భంగి పెక్కగు మూర్తులలో నర్తించెడి నా వర్తన లెన్నంగ, నెంతన్ చెప్పిన, నీకు తగునే...! |
| 128. | తరగని విజ్ఞానమున్ తట్టల తవ్వి తలపై కెత్తన్ తరలాయత నేత్రుండ<br>నే తడవ తడవకు పిలవన్ తరలించుకొనె తనయుల్ లేరే ఇలన్.....! |
| 129. | వేదముల్ చెప్పితి — వినుతి కెక్కినవెన్నో విన్పించు కోకన్ కుమతివై కుందుచుందువే<br>నీకున్ ఏ పగిది యజ్ఞ యాగంబుల్ సుయోగముల్ చెప్పిన ఆ సుదర్శనున్ అందంగల యోగ మున్నదే....! |
| 130. | బ్రతుకే యాగము జగతిన్ పుష్టిన్ గనం సృష్టిన్ నిల్ప నీవే యజ్ఞమున్ సేతువు నీకున్<br>నీవు తిని బ్రతుకుటే చేసెడు యాగమౌ....! |
| 131. | పది మందికిన్ పట్టెడు మెతుకులు పెట్ట నేర్తువే? నీ వేలన్ చూసేదవు...నా చిటికెన వేలున్ పట్టుకొనంగ అల్లరి, చిల్లరి<br>అజ్ఞానపు రణపెంకివై నా విశ్వవిరాట స్వరూపముల్ వినతిన్ చేయ పది తరములకైనన్, వచ్చునే పుణ్య యోగముల్.! |
| 132. | జగంబుల కనలేవు —ముజ్జగంబుల ధాతనౌ నా విధాత రాతన్<br>నీకవగతమౌనే! జగద్గురువునౌ నా అనతి విన నీ అజ్ఞానంబు బాపనా....! |
| 133. | గురువన తెలిసిన వాడే సత్ గురు పదములు పట్టుట కర్హుండౌ! గురుతర బోధనల్ విన్న, సద్గురుడే భగవంతుడు..! |
| 134. | గురువన అర్థము చెప్పెద గురుతుంచు కొన గుప్తనిధియౌ..!<br>గురువు అన గురు శబ్ద సమ్మేళనం అర్థము చెప్పెద అర్థించ కున్నన్, అజ్ఞానము బాపగన్....! |
| 135. | అక్షరము 'గ' కారమున్ సర్వాభీష్ట ప్రదాయకుండౌ గణపతిని స్ఫురించు<br>'ర' కారమున్ రగిలించు అగ్నిన్ 'ఉ' కారమున్ సాక్షాత్ శ్రీవిష్ణుకు సంకేతంబౌ....! |
| 136. | గురువన గుప్త నిధియౌ! ఆ గురు సేవల్ నిష్ఠత చేసితివేని సర్వ సిద్ధి ప్రదుడౌ! |

| | |
|---|---|
| | గురువే అలరారు త్రిమూర్తి స్వరూపమున్.! |
| 137. | చిమ్మని చీకటి యందు మాయన్ చిమ్మ చిక్కడిన మానవునికిన్<br>విజ్ఞానపు వెలుగున్ చిమ్మెడి సర్వ సిద్ధి ప్రదుడే సద్గురువు....! |
| 138. | గురువనుగ్రహము పొందని నరుడు తరించి మోక్షంబంద జాలునే...!<br>గురువున్ ప్రసన్నుడైన ప్రసన్న మౌదురు ముప్పది మూడు కోట్ల దేవతల్....! |
| 139. | అడగక ఏ వరంబు లిత్తురే! కనుకన్ కను కను నరునకున్ భోగ మోక్షములన్ కనగన్ గురుభక్తి, ప్రసాదించు ఇహమున్, పరమున్ గురువన అర్ధము చెప్పితి, జగద్గురు దత్తుని తెల్పెద దశాంశమైనన్....! |
| 140. | దత్తాత్రేయ నామంబు తెల్పు —దత్త శబ్దము రెండు దానంబులన<br>సాధకుండు సమస్తం నెన్నది మిగల్చకన్ స్వామికి సమర్పించినన్, స్వామి స్వయం దత్తుడవు భక్తికి....! |
| 141. | దత్త శబ్దము సూచించు ఈ విషయంబే అనసూయ పుత్రుండు, అసూయ లేకుండగన్<br>సత్వ, రజ, స్తమో గుణంబులన్ లెక్కకు మీరి అత్రి ప్రకాశించగన్ త్రిగుణాతీతుడైన స్వామి.. అత్రి అనసూయ గూడిన తన్ను తాను దత్త మొనర్చు కొనెన్...! |
| 142. | వినతికిన్ నెక్కిన ఈ మహా విషయము ఈ స్వామి యొక్క నామమే గురువై దాటించు భవ సాగరమున్..! |
| 143. | జగతిన్ జీవులెన్నో పుట్టి చచ్చున్ పుణ్య విశేషంబున నరుడై పుట్టు<br>సంసార ఘోర సంద్రాల దాటగ..పరమేశ్వరుని జేర నరదేహము నావౌను...! |
| 144. | నావికన్ నడిపించు ఆత్మ జ్యోతిన్, పుణ్య మార్గమునన్ పురుషోత్తముని చేర్చ ఉత్తమ నావికుడౌ..! |
| 145. | ఆ సద్గురు పాదముల్ సదా నమ్మితి వేని, సద్గతుల్ చూపి సంక్షేమ మార్గముల్ నడిపి సంసార సాగరం దాటించు, నీకు ఇచ్చు మోక్ష సంప్రాప్తముల్..! |
| 146. | చెప్పినన్ ఈ చెవిన్ ఏ జ్ఞానమార్గముల్ ముసుక పోవ కరగంబోసితివేమో సీసముల్ నీ వీనులన్<br>విందు భోజనం నీ ముందట విస్తరినుంచ కాలందన్ని ఆ ఎంగిలి మెతుకుల కెగబడు నీ బ్రతుకులన్<br>ఏ సద్గురుండు చేర్చు, ఆ సరసిజ నయన పద సన్నిధానమున్...! |
| 147. | ఉండెనేని పూర్వ సుకృతంబునన్, గురువులలో సద్గురు నెన్నుట సంభవించు<br>గురుతర బాధ్యత నెరిగి ఎన్ను గురువున్, కాలం కరుగక మానునా! కనులిప్పు..! |
| 148. | కాలంబు కదలి పోవు పూర్వ జన్మ సుకృత యోగంబున తక్కువ<br>పుణ్యమునన్ సద్గురు పదములు పట్ట సద్బుద్ధిన్ కల్గు పథమున ఆచి తూచి ఎన్నుము గురున్..! |
| 149. | నీ పూర్వ జన్మ యోగ ఫలంబునన్ భగవంతు దర్శన మిచ్చినన్ తా పలుకు తా పరంధాము డంచు! |

| | |
|---|---|
| | పరిజ్ఞానమున్నన్ పరికించుము పరంధాముని...! |
| 150. | అర్థమా అడుగడుగున అక్షర, మక్షర అర్థముల్ సెప్పి: అక్షయమౌ పంచాక్షరీ మంత్రంబు<br>పరంబు, ఇహంబు పరికింపన్ కాలము చాలదు అడుగడుగున అడుగుము సులభ మార్గముల్<br>సద్గురు సాయినాథుండ ఉండ చింత లేటికిన్...! |
| 151. | నీ చిత్రములెక్కని చిక్కు ప్రశ్నలన్ చిటుక్కున నే విడదీసి, ఆ చిన్మయ రూపునిగా నిన్ సరిజేసి పురుషోత్తమున్ జేర్తు.! |
| 152. | అజ్ఞాన కాననముల దోవన్ గానక అడుగడుగు కాలం హరించగన్ ఏటికి తిరిగెదవు<br>నాటికి నేటికిన్ సద్గురునైతి ఇది చెపుటకు, నేను ఆనాటి కృష్ణుడన్, నేటి సాయి పరమాత్మనే...! |
| 153. | భగవంతు డలిగెనేని భవమున్, ఇహమున్ పరికింప నే నాటికిన్!<br>భవమున్ దాటించు నావికుడు అజ్ఞానంబునన్ బాప అతని చేత, నీ చేతల్ నుంచుము నిశ్చింతుడవై...! |
| 154. | నే ఆశ్రిత మందారున్ ఆనాడున్, ఈనాడున్! నిక్కమిది చెపుము, నే నాడైనన్ దైవమని నుడివితి నేమో! దైవము!<br>దైవానుగ్రహము నీ యందుండిన దేవుడు చూచు చల్లగ, అని ఆశీర్వదించితినే...! |
| 155. | అడుగడుగున మేదిని యంతయు గురువులంచు మారు వేషముల్..భగవంతుడంచు రంగుల్, భవబంగుల్<br>నొప్పారన్, నీ అడుగులు అజ్ఞానాంబోధిన్ నింపి తాము మునిగిన మురికి గుంటలన్ మిమ్ము ముంచుదురే...! |
| 156. | మెరిసెడి దంతా సువర్ణము కాదు - మరుగున దాచు సద్గురుడు తన సద్బోధనల్<br>అర్హతనెంచి ఆపై భగవంతుని పదంబంది నీ జీవితమున ఉంచున్...! |
| 157. | అడిగిన, గురువు నడిగిన, సద్గురువున్ అడిగిన అవమానం బేమి? అజ్ఞానతన్ బాపి అడుగుమా!<br>జీవితమా, చిన్న విషయము కాదు పురుషోత్తము జేర్చ నూటి కొక్క జన్మం బొచ్చు...! |
| 158. | ఏటికి మోస పోయెదవు ఏటి తరంగంబులై మాటికి మాటికి<br>పుట్టుక వస్తిరి సద్గురువుల మంచున్ సదా మిము నట్టేటన్ ముంచి, పొట్టల్ నింపు కొనన్...! |
| 159. | ఆనాడు కృష్ణ పరమాత్మన్, జగద్గురువున్ జ్ఞానము లేకనే సేవించితినే ఆ సాందీపనిన్...!<br>కానన మందేగిన, కట్టెలు కొట్టిన, గురువు మాట జవదాట కుండుటకే, ఓర్చితి,<br>సశిష్యుండనై జగతిన్ సశిష్యులకున్ ప్రగతిన్ చెప్పితి అడుగడుగునన్...! |
| 160. | రాముడు వశిష్టు గురువుగ నెంచి చేసె గురు శుశ్రూషల్<br>గురుతర బాధ్యతల్ తర, తరముల్ తమ యందు తార తమ్యముల్ తెలియ జెప్ప...! |
| 161. | తక్కువ ఏమని తెలిచిరే సాక్షాత్ శ్రీమన్నారాయణ అవతారంబున్! భగవంతుడటంచు ఏనాడైనన్ వాక్కున చెప్పిరే.! |
| 162. | తొణకదు పరిపూర్ణ కుంభమున్ అర్థంబుగ నుండిన, నీరు చిందున్ పైపైకి |

| | |
|---|---|
| | తన అజ్ఞాన రీతులన్ తెలియం జెప్పుటకే! సద్గురు వెదురైన చెప్పడు, తా భగవంతు డంచున్...! |
| 163. | అడుగడుగున అజ్ఞాన మందిన భువిన్ లెక్కకు మిక్కుటమై వొచ్చు గురువుల మంచున్<br>బ్రతకన్ నేర్చిన మోసకారులకున్ ఎర వేయకు, జీవితము మరి వొచ్చునా! చచ్చుచు పుట్టుచుందువే...! |
| 164. | నన్ను నమ్ము —ఏటికి ఏటికి ఎదురీతలన్ నాటికి నేటికి నీ ముందుంటి సద్గురు సాయినాథున్<br>సర్వస్య శరణాగతి అన సద్గతి నిత్తున్ నిన్ సరిదిద్దన్, నా తిప్పలు నాకు తప్పవు, నీ కేటికిన్...! |
| 165. | నే ఆ నిండు కుండ పగిదిన్ తొణకక నుంటి, నకిలి గురువుల పగిదిన్<br>నేనే దైవంబని చెప్పలేదే నాటికిన్ దైవంబున్ నమ్మిన సద్గతుల నిచ్చున్...! |
| 166. | నే జగద్రక్షకుండ, నా వేల వేల అక్షుల వీక్షించెద, నీ కుక్షిం నింప, వేయకు అక్కుపక్షి రీతుల్...! |
| 167. | కన్ కన్...సర్వస్య శరణాగతి చేయుము సద్గురువు నందైనన్, సదా నిర్మల మతివై నీ సంగతి నే చూసెద ఆపై ఇత్తు సద్గతుల్.! |

ॐ ॐ ॐ